RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 147 | బుధవారం 07 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

ఢిల్లీ,

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులతో మోదీ చర్చించారు. ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో పరిశోధనకు ఖూాా రవాణా రంగాల అనుసంధానానికి జాతీయ మాస్టర్ ప్లాన్ రూపొందించిది.రైల్వేలు, రోడ్లు, పోర్టులు, ఏవియేషన్‌కు ప్రణాళికలను సిద్ధం చేసింది. భారీ మౌలిక ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఖూాా ఏర్పాటు చేసింది. రూ.10 వేల కోట్లతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి నిధి ఏర్పాటుకు కేబినెట్ ఆమో దించింది. రూ.10 వేల కోట్లతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి నిధిని ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి మండలి నిర్ణయించింది.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్

# రాజీనామా కోరుతూ విపక్షాల నిరసనలు

వార్త 2లో

బారికేడ్ ఎక్కి రాహుల్ గాంధీ నిరసన..

సీఈసీ రాజీనామాకు డిమాండ్

జాతీయ జెండాని ఊపుతూ రాహుల్ గాంధీ నిరసన

ఆ తరువాత వారిని పోలీసు వాహనంలోకి తరలించారు

కానీ వారు వాహనం నుంచి దిగి మళ్లీ నిరసన

నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మరో ర్యాలీ

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ విపక్షాలు ప్రారంభించిన నిరసనలు నేడు పతాకస్థాయికి చేరుకున్నాయి. ఈసీ ప్రధాన కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు భారీ నిరసనకు తెరతీశారు. విపక్ష ఎంపీలను అడ్డుకునేందుకు పోలీసులు ఈసీ కార్యాలయం ఎదుట బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈసీ కార్యాలయానికి (నిర్వచన్ సదన్) కొద్ది దూరంలో రాహుల్ గాంధీ ఓ బారికేడ్ ఎక్కి నిరసనకు తెలిపారు. జాతీయ జెండాని ఊపుతూ రాహుల్ గాంధీ నిరసన తెలుపుతుండగా అక్కడే ఉన్న ఇతర నిరసనకారులు ఆయనకు మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

### మోదీపై ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం: ఆస్ట్రేలియా మాజీ ప్రధాని

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం ఉందని ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రడ్ పేర్కొన్నారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం వంటి కీలక సాంకేతిక రంగాల్లో భారత్–అమెరికా ముందుకు సాగుతున్న సమయంలో కెవిన్ రడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సుంకాలు, మార్కెట్ ప్రవేశంపై చర్చలు కఠినంగా ఉన్నప్పటికీ, అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య చర్చలలో భారతదేశం సాపేక్షంగా బలమైన స్థితిలో ఉందని రడ్ అన్నారు.

2

### తీవ్ర విషాదం.. తల పైనుంచి ట్రాక్టర్ దూసుకెళ్లి యువ క్రీడాకారిణి మృతి..

పంజాబ్‌లోని లూధియానాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్కూటీ పైనుంచి ప్రమాదవశాత్తూ కిందపడిన ఓ 14 ఏళ్ల హ్యాండ్‌బాల్ క్రీడాకారిణి ప్రాణాలు కోల్పోయింది. ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్.. బాలిక తల పైనుంచి దూసుకెళ్లడంతో ఆమె మృతిచెందింది. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు.. బాలికను 9వ తరగతి విద్యార్థిని అన్షికగా గుర్తించారు. సోమవారం సాయంత్రం ఆ క్రీడాకారిణి మరో ఇద్దరు బాలురతో కలిసి స్కూటీపై హ్యాండ్‌బాల్ ప్రాక్టీస్ కోసం పాఠశాలకు వెళ్తుం డగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబం ధిం చిన సీసీటీవీ దృశ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

2



2

### కెప్టెన్ స్మిత్ మచ్చార్ తలకు గాయం.. ఎమర్జెన్సీ సర్జరీ

### సిరిసిల్లకు మంత్రి పదవి కొత్తదా?.. రేవంత్‌పై కవిత తీవ్ర విమర్శలు

2

సిరిసిల్లకు మంత్రి పదవి కొత్తేమీ కాదని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల.. సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. గత పదేళ్లుగా ఇక్కడ మంత్రి ఉన్నారని అన్నారు. ఇప్పుడు మంత్రి పదవి ఇస్తామని చెప్పి మరోసారి ప్రజలను నమ్మించి ఓట్లు అడగడం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. సిరిసిల్లకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి స్వయంగా నిధులు కేటాయించే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి రాజకీయాలు తప్ప మరే అంశంపై దృష్టి లేదని కవిత విమర్శించారు.

2

### సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.. ఎంపీ చామల

2

### ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి బెయిల్ మంజూరు

మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదు..

2

### ఆదాయం పెరుగుతోంది: మంత్రి జూపల్లి

మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదని.. ఆదాయం పెరుగుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కేసీఆర్ హయాంలో మద్యం విక్రయాల ద్వారా రూ.10 వేల నుంచి రూ.36 వేల కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ విపక్షాల నిరసనలు

### బారికేడ్ ఎక్కి రాహుల్ గాంధీ నిరసన.. సీఈసీ రాజీనామాకు డిమాండ్

### జాతీయ జెండాని ఊపుతూ రాహుల్ గాంధీ నిరసన

### ఆ తరువాత వారిని పోలీసు వాహనంలోకి తరలించారు

### కానీ వారు వాహనం నుంచి దిగి మళ్లీ నిరసన

### నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మరో ర్యాలీ

**ఇంటర్నెట్ డెస్క్:**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ విపక్షాలు ప్రారంభించిన నిరసనలు నేడు పతాకస్థాయికి చేరుకున్నాయి. ఈసీ ప్రధాన కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు భారీ నిరసనకు తెరతీశారు. విపక్ష ఎంపీలను అడ్డుకునేందుకు పోలీసులు ఈసీ కార్యాలయం ఎదుట బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈసీ కార్యాలయానికి (నిర్వచన్ సదన్) కొద్ది దూరంలో రాహుల్ గాంధీ ఓ బారికేడ్ ఎక్కి నిరసనకు తెలిపారు. జాతీయ జెండాని ఊపుతూ రాహుల్ గాంధీ నిరసన తెలుపుతుండగా అక్కడే ఉన్న ఇతర నిరసనకారులు ఆయనకు మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ నేతల నిరసన తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో పోలీసులు రాహుల్ గాంధీ, మరో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత వారిని పోలీసు వాహనంలోకి తరలించారు. కానీ వారు వాహనం నుంచి దిగి మళ్లీ నిరసనకు తెరతీశారు. అక్కడే బైఠాయించి నిరసనను కొనసాగిస్తున్నారు.

పార్లమెంటు భవనం నుంచి ఈసీ ప్రధాన కార్యాలయం నిర్వచన్ సదన్ వరకూ నేడు ప్రతిపక్ష ఎంపీలు మార్చి తలపెట్టిన విషయం తెలిసిందే. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్న బ్యానర్లు ప్రదర్శిస్తూ మార్చి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎంకే, ఆప్ మాత్రం దూరంగానే ఉండిపోయాయి. శీతాకాల పార్లమెంటు సమావేశాల వరకూ తమ నిరసనను కొనసాగించేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధమైనట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా కార్యాచరణను సిద్ధం చేసుకునేందుకు కాంగ్రెస్ సోమవారం ఓ సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా ఈసీని చీటింగ్ కమిషన్ అంటూ విమర్శించడం ప్రారంభించింది. అక్టోబర్ 10 –20 తేదీల మధ్య సేవ్ ఓట్, సేవ్ డెమోక్రసీ కార్యక్రమాన్ని కూడా కాంగ్రెస్ ప్లాన్ చేసింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా మండలస్థాయిలో బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. ఆ తరువాత అక్టోబర్ 25 నుంచి నవంబర్ 25 వరకూ పలు చోట్ల ఈసీ తీరును ఎండగడుతూ బహిరంగ సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మరో ర్యాలీని కూడా ప్లాన్ చేశారు. అదే నెలలో 25, 26 తేదీల్లో ఢిల్లీలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ఆరు ర్యాలీలు కూడా నిర్వహించనున్నారు.

## మోదీపై ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం: ఆస్ట్రేలియా మాజీ ప్రధాని

**ఇంటర్నెట్ డెస్క్:**

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం ఉందని ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రడ్ పేర్కొన్నారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం వంటి కీలక సాంకేతిక రంగాల్లో భారత్–అమెరికా ముందుకు సాగుతున్న సమయంలో కెవిన్ రడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సుంకాలు, మార్కెట్ ప్రవేశంపై చర్చలు కఠినంగా ఉన్నప్పటికీ, అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య చర్చలలో భారతదేశం సాపేక్షంగా బలమైన స్థితిలో ఉందని రడ్ అన్నారు. ఇటీవల అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న రడ్.. భారత్, ట్రంప్ ప్రభుత్వం మధ్య చర్చలు చురుకుగా కొనసాగుతున్నాయని, అంతిమ ఫలితం ఇద్దరు నాయకుల మధ్య రాజకీయ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు.ట్రంప్‌నకు భారత్ పట్ల ఉన్న సానుకూల దృక్పథం కారణంగా, అనేక ఇతర దేశాలతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉందని రడ్ పేర్కొన్నారు . అలాగే రష్యా–ఉక్రెయిన్ ఘర్షణలో ప్రాణనష్టం తీవ్ర స్థాయికి చేరుకుందని, దౌత్య పరిష్కారానికి దోహదపడేందుకు భారతదేశం చేస్తున్న ప్రయత్నాలను తాను స్వాగతిస్తున్నానని రడ్ పేర్కొన్నారు. అలాగే జైశంకర్‌ను ప్రపంచవ్యాప్తంగా మంచి సంబంధాలున్న విదేశాంగ మంత్రిగా అభివర్ణించారు.

## తీవ్ర విషాదం.. తల పైనుంచి ట్రాక్టర్ దూసుకెళ్లి యువ క్రీడాకారిణి మృతి..

**లూధియానా:**

పంజాబ్‌లోని లూధియానాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్కూటీ పైనుంచి ప్రమాదవశాత్తూ కిందపడిన ఓ 14 ఏళ్ల హ్యాండ్‌బాల్ క్రీడాకారిణి ప్రాణాలు కోల్పోయింది. ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్.. బాలిక తల పైనుంచి దూసుకెళ్లడంతో ఆమె మృతిచెందింది. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు.. బాలికను 9వ తరగతి విద్యార్థిని అన్షికగా గుర్తించారు. సోమవారం సాయంత్రం ఆ క్రీడాకారిణి మరో ఇద్దరు బాలురతో కలిసి స్కూటీపై హ్యాండ్‌బాల్ ప్రాక్టీస్ కోసం పాఠశాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.సీసీటీవీ దృశ్యాల ప్రకారం.. అన్షిక ప్రయాణిస్తున్న స్కూటీ 20 టన్నుల ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేసింది. అదే సమయంలో ఎదురుగా మరో ద్విచక్ర వాహనం రావడంతో స్కూటీపై ఉన్న వారు ఒక్కసారిగా బ్రేకులు వేశారు. దీంతో అదుపుతప్పి ముగ్గురూ రోడ్డుపై పడిపోయారు. వెనుక కూర్చున్న అన్షిక పడిన సమయంలో ఆమె తల పైనుంచి ట్రాక్టర్ టైర్ వెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడిన బాలికను వెంటనే లూధియానాలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్సపొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

### రాష్ట్రస్థాయి పోటీకి వెళ్లాల్సి ఉండగా..

అన్షిక మంచి హ్యాండ్‌బాల్ క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. మంగళవారం బఠిండాకు వెళ్లి రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో తన జట్టు తరఫున పాల్గొనాల్సి ఉంది. ఇంతలోనే జరిగిన ఈ ప్రమాదం ఆమె కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకుని ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులు, ట్రాక్టర్‌లో ఉన్న లోడ్ తదితర అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా, రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనాల్సిన ఓ యువ క్రీడాకారిణి ఇలా అకాల మరణం చెందడం లూధియానాలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## కెప్టెన్ స్మిత్ మచ్చార్ తలకు గాయం.. ఎమర్జెన్సీ సర్జరీ

**ఇంటర్‌నెట్ డెస్క్:**

ఒమనీ కోపైలట్ హమామ్ అల్ హమ్మామీ చేతిలో తీవ్రంగా గాయపడి విమానం కూలకుండా కాపాడిన ఫ్లైదుబాయ్ విమానం హీరో, భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్ పుర్రెకు ఫ్రాక్చర్ ఏర్పడిందని డాక్టర్లు తెలిపారు. గత కొద్ది రోజులుగా యూఏఈలోని అబుదాబిలో ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గత నెల 30న ఫ్లైదుబాయ్ విమానం దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తుండగా కోపైలట్ హమ్మామీ.. కాక్‌పిట్‌లోని గొడ్డలి తీసుకుని మచ్చార్‌పై విచక్షణారహితంగా దాడి చేసిన విషయం తెలిసిందే.తీవ్రంగా గాయపడినా.. మచ్చార్ అలాగే హమ్మామ్‌ను ప్రతిఘటించి 174 మందిని కాపాడారు. విమానం సౌదీ అరేబియాలోని తబుక్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండ్ అయ్యాక మచ్చార్‌ను వెంటనే ప్రిన్స్ సుల్తాన్ బిన్ అబ్దుల్ అజీజ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయన పుర్రెను రీకన్‌స్ట్రక్ట్ చేశారు. ఆయన పుర్రెలో ఫ్రాక్చర్ ఏర్పడినట్లు గుర్తించారు. మెరుగైన చికిత్స కోసం తర్వాత ఆయనను యూఏఈలోని అబుధాబిలో మిలిటరీ ఆసుపత్రికి తరలించారు. ఆయన పుర్రెకు అయిన గాయాన్ని 'డిప్రెస్డ్ స్కల్ ఫ్రాక్చర్' గా వ్యవహరిస్తామని డాక్టర్లు తెలిపారు.ఇలాంటి స్థితిలో పుర్రె విరిగి, అందులోని ఎముక ముక్క మెదడు వైపు వెళుతుందన్నారు. ఇది సీరియస్ గాయమని, ఈ స్థితిలో ఎముక ముక్క మెదడుపై ఒత్తిడి కలిగించడం లేదా గాయపరచడం వంటివి చేసే ప్రమాదం ఉందని డాక్టర్లు వివరించారు. ఈ టైంలో పేషెంట్‌కు అత్యవసర మెడికల్ కేర్ లేదా సర్జరీ అవసరమన్నారు. అయితే, మచ్చార్ వేగంగానే కోలుకుంటున్నారని, చికిత్సకు బాగా స్పందిస్తున్నారని వెల్లడించారు. కాగా.. మచ్చార్‌ను కలిసేందుకు అధికారులు ఆయన కుటుంబ సభ్యులను అనుమతించారు. దీంతో వారు మచ్చార్‌ను కలిసి మాట్లాడారు.

## సిరిసిల్లకు మంత్రి పదవి కొత్తదా?.. రేవంత్‌పై కవిత తీవ్ర విమర్శలు

**రాజన్న సిరిసిల్ల,**

సిరిసిల్లకు మంత్రి పదవి కొత్తేమీ కాదని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల.. సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. గత పదేళ్లుగా ఇక్కడ మంత్రి ఉన్నారని అన్నారు. ఇప్పుడు మంత్రి పదవి ఇస్తామని చెప్పి మరోసారి ప్రజలను నమ్మించి ఓట్లు అడగడం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. సిరిసిల్లకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి స్వయంగా నిధులు కేటాయించే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి రాజకీయాలు తప్ప మరే అంశంపై దృష్టి లేదని కవిత విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సిరిసిల్ల.. వేములవాడ ప్రాంతాల్లో ఒక్క ఎకరాకు కూడా నీరు రాలేదని ఆమె ఆరోపించారు.వేములవాడ ఆలయ అభివృద్ధిపై కూడా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయ అభివృద్ధిని కాంక్రీట్ నిర్మాణాలతో కాకుండా కృష్ణా శిలతో చేపట్టాలని సూచించారు. ఆలయానికి ఉన్న చారిత్రక.. ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నేరెళ్ల ఇసుక బాధితులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల అభివృద్ధి, సాగునీటి సమస్యలు, నేరెళ్ల బాధితుల అంశాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కవిత కోరారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.. ఎంపీ చామల

**ఢిల్లీ,**

ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, 'సర్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు(మంగళవారం) ఏబీఎన్–ఆంధ్రజ్యోతి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ పేరుతో అనేక రాష్ట్రాలలో లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. పార్లమెంట్ మకర ద్వారా నుంచి కేంద్ర ఎన్నికల సంఘం వరకు ర్యాలీగా వెళ్తామని.. ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి పత్రాన్ని అందజేస్తామని చెప్పారు.కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి మంత్రి అమిత్ షా తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఇద్దరూ కూడా ఖూనీ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పార్లమెంట్ నుంచి ఈసీ వరకు వెళ్లకుండా ఎంపీల హక్కులను కాలరాస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు.కాగా.. కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఎంపీలంతా ఆందోళన చేయనున్నారు. ఇప్పటికే పార్లమెంట్ మకరద్వారానికి ఇండియా కూటమి ఎం పీలు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా ఎన్నికల సంఘం కార్యాలయంవైపు పాదయాత్రగా వెళ్లాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

## మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదు.. ఆదాయం పెరుగుతోంది: మంత్రి జూపల్లి

**హైదరాబాద్,**

మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదని.. ఆదాయం పెరుగుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ హయాంలో మద్యం విక్రయాల ద్వారా రూ.10 వేల నుంచి రూ.36 వేల కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.ఆ పదేళ్లలో మద్యం విక్రయాల ద్వారా 265 శాతం ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మద్యం విక్రయాల ద్వారా రూ.40 వేల కోట్లు ఆదాయం వస్తుందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4 వేల కోట్ల ఆదాయం మాత్రమే పెరిగిందని గణాంకాలతో సహా ఆయన వివరించారు.ఇక క్యూర్ అర్బన్ పరిధిలో 40 ఎక్స్‌ట్రా బార్లలు వచ్చాయని చెప్పారు. అయితే బార్ షాపుల వాళ్లకు కూడా కాంపిటీషన్ ఉంటుందన్నారు. మిగతా రాష్ట్రాల్లో వలే తెలంగాణలో కూడా ఈ కాంపిటేషన్ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

లిక్కర్ ఉత్పత్తికి నీటి కొరత రాదు

ప్రివిలేజ్ ఫీజు వల్ల బార్‌లకు ఎలాంటి నష్టం లేదని.. కానీ తాగేవారిపై కొంత భారం పడుతుందని మంత్రి జూపల్లి అన్నారు. లిక్కర్ ఉత్పత్తికి నీటి కొరత రాదని స్పష్టం చేశారు. కృష్ణా వాటర్, డిండిపై సీఎం రేవంత్ రెడ్డితో సోమవారం సమీక్ష జరిగిందని గుర్తు చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఆయకట్టు పెంచుతూ పోయారని.. దానికి తగినట్లుగా వాటర్ సోర్స్ పెంచలేదని అన్నారు. ఏదుల రిజర్వాయర్ నుంచి కాకుండా శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి తీసుకుంటే తెలంగాణకు ఉపయోగం ఉంటుందని సీఎం రేవంత్‌కు వివరించామని తెలిపారు. ఏదుల నుంచి నీరు తీసుకోవడం వల్ల ఎదురయ్యే ఇబ్బందుల గురించి చెప్పామన్నారు.అలాగే నల్లగొండకు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అచ్చంపేట మీదుగా నీరు ఇవ్వాలని కోరామని చెప్పారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండికి వాటర్ విషయంలో సమగ్ర విచారణ చేయాలని ఈ సంధ్భంగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గుర్తు చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో 854 అడుగుల కంటే తక్కువ నీరు ఉంటే.. ఆ జాలాలను ఏపీ తీసుకెళ్లడానికి వీల్లేదని అప్పట్లో తాను స్టే తీసుకొచ్చానని వివరించారు. కర్ణాటక నుంచి వారం రోజులు తెలంగాణకు వాటర్ వచ్చాయని పేర్కొన్నారు. ఇంగ్లాండ్, లండన్‌లో కార్ వాషింగ్ చేయవద్దంటూ రూల్ పెట్టారని గుర్తు చేశారు. శ్రీశైలం నీటిని సాధ్యమైనంత మేరకు వాడుకుంటామని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్,**

ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డికి ఉప్పరపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. లైంగిక వేధింపుల కేసులో అతడిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. 67 రోజులపాటు జైల్లో ఉదయ్ కృష్ణారెడ్డి ఉన్నారు. న్యాయస్థానం ఈ రోజు (మంగళవారం) అతడికి బెయిల్ మంజూరు చేయడంతో విడుదలయ్యారు.రూ.25 వేల చొప్పున రెండు పూచీకత్తులతో బెయిల్ మంజూరు చేసింది. ప్రతి ఆదివారం పోలీసుల ఎదుట హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. జాతీయ పోలీసు అకాడమీలో వేధింపులకు పాల్పడ్డారని మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా జులై 18వ తేదీన అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.అనంతరం ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసి ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు విచారణ తర్వాత న్యాయస్థానం అతడికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. అప్పటినుంచి ఉదయ్ కృష్ణారెడ్డి చర్లపల్లి జైల్లోనే రిమాండ్ ఖైదీగా ఉంటున్నారు. ఈరోజు న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో అతను విడుదలయ్యారు.

## జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలి

**( అన్వేషనేత్రం ):**

జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మంత్రులను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. కుత్బుల్లాపూర్ లో గృహ సముదాయ భవనాల శంకుస్థాపనకు విచ్చేసిన రెవిన్యూ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ మినిస్టర్ దుద్దిల శ్రీధర్ బాబులను ప్రతినిధి బృందం కలిసింది. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మంత్రులను కోరింది. ఇందుకు మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుందని మంత్రి

పొంగులేటి తెలిపారు. కచ్చితంగా జర్నలిస్టులకు తమ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, కార్యదర్శి మల్లేష్, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి లతోపాటు పలువురు జర్నలిస్టు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## శాసన మండలి పట్టభద్రుల ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం

## ప్రజాస్వామ్యంలో యువతనే కీలక పాత్ర పోషించాలి

## పట్టణంలోని అన్ని వార్డుల్లో హెల్ప్ లైన్ కేంద్రాలను ప్రారంభించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :06 ( అన్వేషనేత్రం ):

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని , ప్రజాస్వామ్యంలో యువతనే కీలక పాత్ర పోషించాలని ఖమ్మం వరంగల్ ఉమ్మడి నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, డీసీసీ కోశాధికారి కక్కిరెని శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బైరు వెంకన్న గౌడ్ పిలుపునిచ్చారు.

మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని 47వ వార్డులో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో 46,47 వార్డులకు సంభందించిన గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో తక్షణమే నమోదు కేంద్రాలని ప్రారంభించాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత ఉన్న ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో పట్టభద్రుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు దాన్ని బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువ పట్టభద్రులు తమ ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అన్నారు.

పట్టభద్రులకు అవసరమైన సమాచారం, నమోదు ప్రక్రియకు సంబంధించిన సహకారం ఈ కేంద్రంలో అందించనున్నట్లు తెలిపారు. ఓటర్ నమోదుకు సంబంధించి సందేహాలు ఉన్న వారికి వివరాలు తెలియజేసి, అవసరమైన విధానంపై అవగాహన కల్పించేందుకు పార్టీ శ్రేణులు అందుబాటులో ఉంటాయని, అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువత రాజకీయ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య ప్రక్రియలో యువత చురుకుగా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉన్నత విద్యను పూర్తిచేసిన పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు, ఎన్నికల సమయంలో తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా వ్యక్తం చేయాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని, దాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో 46వ వార్డు ఇంచార్జ్ దంతాల సాయి నవీన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, చేనేత సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత, డీసీసీ మాజీ కార్యదర్శి అక్కేనపల్లి జానయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు నరేందర్ నాయుడు, ఇగ్రార్ అహ్మద్, గుణగంటి సైదులు గౌడ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సాయి కృష్ణ, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు(డిఆర్) తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ కాలమ్ చేర్చే వరకు కేంద్రంపై పోరాడుతాం

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 06 ( అన్వేషనేత్రం ):

ఓబీసీ కాలమ్ చేర్చే వరకు బిజెపిని వదిలిపెట్టబోమని కేంద్రంపై పోరాడి విజయం సాధించి తీరుతామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షం భవం లో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జాతి జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలని ప్రధాన డిమాండ్ తో బీసీలు రోడ్డు ఎక్కి ఉద్యమిస్తుంటే కేంద్ర ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టైనా లేకపోవడం సిగ్గుచేటని, ఓ బి సి కాలమ్ చేర్చే వరకు కేంద్రంపై పోరాటం కొనసాగిస్తామని బీసీల లెక్కలు తేలితే తమకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం జరుగుతుందని కుట్రతోనే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రస్తుతం జరిగే జన గణనలో ఓబీసీ కాలమ్ చేర్చడం లేదని, కుల గణన చేయకుండా బీసీ వ్యతిరేక పార్టీగా మిగిలిపోతారని భవిష్యత్తులో ఆ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందని ఇప్పటికే బిజెపి అగ్రవర్ణాల పార్టీగా ముద్ర వేసుకున్నదని ఇక జనగణన లో ఓబిసి కాలమ్ లేకపోతే బీసీలు మరి కొన్ని దశాబ్దాల కాలం వెనుకబాటు తనానికి గురవుతారని అలాగే బీసీ కుల గణన చేయాలని డిమాండ్ చేయని పార్టీలు కూడా బీసీ ద్రోహులు గానే చరిత్రలో మిగిలిపోతారని జాతీయస్థాయిలో ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని ముఖ్యంగా ఇండియా కూటమిలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీ ఉద్యమానికి మద్దతునివ్వాలని ఎన్డీఏ కూటమిలోని రాజకీయ పక్షాలు ఆత్మ పరిశీలన చేసుకుని బీసీల పక్షాన ఉండాలా బిసి వ్యతిరేక పార్టీలుగా మిగిలిపోవాలో తెలుసుకోవాలని ఆయన అన్నారు సమావేశానికి పి సాంబశివరావు అధ్యక్షత వహించగా సిహెచ్. రాములు వి వెంకటేశ్వర్లు ఎన్ బిక్షం ఆర్ సైదులు పి సోమయ పాల్గొన్నారు.

# వన్-డే సింపోజియం ఆన్ తెలంగాణ సోషియో-ఎకనామిక్ అనాలిసిస్" సదస్సులో ఎమ్మెల్యే వేముల వీరేశం

హైదరాబాద్, అన్వేషనేత్రం:

తెలంగాణ సామాజిక-ఆర్థిక పరిస్థితులు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, విద్యారంగంపై చర్చించేందుకు హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో "వన్-డే సింపోజియం ఆన్ తెలంగాణ సోషియో-ఎకనామిక్ అనాలిసిస్" సదస్సు నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని నిజాం కాలేజీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిజాం కాలేజీ ఆడిటోరియంలో జరిగిన ఈ

కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిజాం కాలేజీ యాజమాన్యం,ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సదస్సును ఉద్దేశించి ప్రారంభ..ఉపన్యాసం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్రానికి మిగులు బడ్జెట్‌తో కూడిన ఆర్థిక పరిస్థితులు అందుబాటులోకి వచ్చినప్పటికీ, నాటి ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేయలేకపోయిందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఫలాలు అందించే దిశగా చర్యలు చేపడుతోందని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. తెలంగాణ సామాజిక-ఆర్థిక పరిస్థితులపై విద్యార్థులు అధ్యయనం చేయడం, వాస్తవ పరిస్థితులను విశ్లేషించడం అభినందనీయమని అన్నారు. సమాజం, ఆర్థిక వ్యవస్థ, విద్య, అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులు లోతైన అవగాహన పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానాన్ని శాస్త్రీయంగా విశ్లేషించే ఇటువంటి సదస్సులు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం కాలేజీ ప్రిన్సిపాల్,ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెడ్,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారం

## ?తెలంగాణలోనే విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి

## బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు

## రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## మునగాలలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కు శంకుస్థాపన

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్:06 ( అన్వేషనేత్రం ):

రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఉచితం కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున తోడ్పడతారని, తద్వారా జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని చెప్పారు.

??సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

??రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు.

?ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా చూడొద్దని భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులపై చేస్తున్న ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తిరిగి ప్రయోజనం చేకూర్చే పెట్టుబడిగా అభివర్ణించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం, పిల్లలు చదువుకోవడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు పెట్టుబడి సాయం అందడం ద్వారా రాష్ట్ర ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలన్నింటి అంతిమ లక్ష్యం పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమేనని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు

??నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ బీమా

?రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కుటుంబ యజమానికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి కుటుంబం తమ కుటుంబానికి భద్రత ఉందనే ధైర్యంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలోనే ప్రత్యేకమైన పథకంగా ఇందిరమ్మ కుటుంబ బీమాను అమలు చేయనున్నట్లు తెలిపారు.

?రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

?ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే పాఠశాలలో ఒకే కుటుంబంలా చదువుకునేలా ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు క్రీడలు, స్టేడియం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు.

? ప్రజలే మా కుటుంబం

?కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలే తమ కుటుంబమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెబుతున్నారని, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులు లభించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని భట్టి అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారాన్ని ప్రదర్శించడానికి కాకుండా ప్రజలు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడానికి పనిచేయాలని, ఆ కోవాలోనే ఉత్తం దంపతులు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అభివర్ణించారు. మునగాల హెలిప్యాడ్ నుంచి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన ప్రాంతం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలిసిన పిట్టంపల్లి నూతన కాంగ్రెస్ కార్యవర్గం

నకిరేకల్,అన్వేషనేత్రం:

చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యేవేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలిసింది.

ఈ సందర్భంగా నూతన గ్రామశాఖ అధ్యక్షుడు మేడి విష్ణువర్ధన్,కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యక్షులు జక్కల రాజు, నారగోని లింగస్వామి, అందే శేఖర్, ప్రధాన కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర్లు, కార్యదర్శులు అంతటి సత్తయ్య, మహిళ భిక్షమయ్య, మేడి లింగస్వామి, బాతరాజు సుక్కులు, మేడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# 2050 నాటికి వృద్ధ భారతం

ఒకప్పుడు భారతదేశాన్ని ప్రపంచం యువదేశంగా అభివర్ణించింది. విస్తారమైన యువ జనాభా, పనిచేసే వయస్సులో ఉన్న ప్రజల సంఖ్య, వేగంగా విస్తరిస్తున్న ఆర్థిక వ్యవస్థ- ఇవన్నీ భారతదేశానికి జనాభాపరమైన బలాలుగా భావించాం. కానీ కాలం మారుతోంది. జననాల రేటు తగ్గుతోంది. ఆయుర్దాయం పెరుగుతోంది. కుటుంబ పరిమాణం కుదుస్తోంది. ఫలితంగా యువ భారతం క్రమంగా వృద్ధ భారతంగా రూపాంతరం చెందుతోంది. సంపన్న దేశంగా ఎదగక ముందే వృద్ధ దేశంగా మారుతున్నామా? అనే ప్రశ్న ఇప్పుడు కేవలం ఆందోళన కాదు; దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ప్రశ్నగా మారుతోంది. భారతదేశంలో 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సున్న వారి సంఖ్య 2011 జనగణన ప్రకారం 10.38 కోట్లు. 2021 నాటికి ఈ సంఖ్య సుమారు 13.79 కోట్లకు చేరినట్లు ప్రభుత్వ అంచనాలు సూచిస్తున్నాయి.

2031 నాటికి ఇది 19.38 కోట్లకు చేరవచ్చని అంచనా. సాధారణ జనాభా పెరుగుదలతో పోలిస్తే వృద్ధుల జనాభా మరింత వేగంగా పెరుగుతున్నదే ఈ మార్పుకు ప్రధాన సంకేతం. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనాల ప్రకారం 2050 నాటికి భారతదేశంలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య మొత్తం జనాభాలో 20 శాతానికి పైగా ఉండవచ్చు. అంటే దాదాపు ప్రతి ఐదుగురు భారతీయుల్లో ఒకరు వృద్ధులై ఉండే పరిస్థితి ఏర్పడవచ్చు. మరో అంచనా ప్రకారం 2050 నాటికి దేశంలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య సుమారు 34.6 కోట్లకు చేరవచ్చు. 80 ఏళ్లు పైబడిన అత్యంత వృద్ధుల సంఖ్య కూడా వేగంగా పెరగనుంది. అంటే రాబోయే కాలంలో సమస్య కేవలం వృద్ధుల సంఖ్య పెరగడం కాదు; దీర్ఘకాలిక వైద్యం, సంరక్షణ, ఆర్థిక భద్రత, ఒంటరితనం, వికలాంగత, మానసిక ఆరోగ్యం వంటి అనేక అంశాలు దేశం ముందుకు రానున్నాయి. భారత జనాభా మార్పు వెనుక ప్రధాన కారణం తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు. 2025లో భారతదేశ మొత్తం సంతానోత్పత్తి రేటు ప్రతి మహిళకు సగటున 1.9 గా ఉందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి గణాంకాలు సూచిస్తున్నాయి. తరాల స్థాన భర్తీకి అవసరమైన 2.1 స్థాయి కంటే ఇది తక్కువ. మరోవైపు వైద్య సదుపాయాలు మెరుగుపడటం, శిశు మరణాలు తగ్గడం, ఆయుర్దాయం పెరగడంవల్ల వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ఒకవైపు పుట్టే పిల్లల సంఖ్య తగ్గుతుండగా, మరోవైపు ఎక్కువకాలం జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ రెండు పరిణామాలు కలిసి భారతదేశ వయస్సు నిర్మాణాన్ని సమూలంగా మార్చుతున్నాయి. ఇది అభివృద్ధికి వ్యతిరేకమైన పరిణామం కాదు. ప్రజలు ఎక్కువకాలం ఆరోగ్యంగా జీవించడం నిజానికి వైద్య, సామాజిక పురోగతికి సంకేతం. ప్రస్తుతం పనిచేసే వయస్సులో ఉన్న జనాభా పెద్ద సంఖ్యలో ఉంది. ఈ దశలోనే విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక భద్రత రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టాలి. ఎందుకంటే ఈ రోజు పనిచేస్తున్న యువతే రేపటి వృద్ధ భారతానికి ఆర్థిక ఆధారం. వృద్ధాప్యం వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచించడం ఆలస్యం. వృద్ధాప్య దేశానికి పునాది యువ దశలోనే పడుతుంది. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనాల ప్రకారం 2046 నాటికి భారతదేశంలో వృద్ధుల సంఖ్య 0- 15 ఏళ్ల పిల్లల సంఖ్యను మించవచ్చు. ఇది భారత జనాభా చరిత్రలో ఒక కీలక మలుపు. దేశం ఇప్పటి నుంచే దీనికి సిద్ధం కావాలి. జనాభా పరంగా ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న భారత్‌కు ఇప్పుడు మరో పరీక్ష ఎదురవుతోంది. అది కేవలం ఎక్కువ జనాభాను నిర్వహించడం కాదు; మారుతున్న జనాభా నిర్మాణాన్ని సమర్థంగా నిర్వహించడం. దేశ అభివృద్ధిని ఇకపై కేవలం స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటుతో కొలవడం సరిపోదు. ఒక దేశం తన వృద్ధ పౌరులకు ఎంత భద్రత, ఆరోగ్యం, గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పిస్తుందన్నదీ అభివృద్ధికి కొలమానంగా మారాలి. వృద్ధాప్యం భవిష్యత్తు సమస్య కాదు; అది ఇప్పటికే ప్రారంభమైన వర్తమాన వాస్తవం. సంపద పెరగకముందే వృద్ధాప్యం రావడం తప్పనిసరిగా విషాదం కాదు. కానీ సంపద సృష్టించే సమయంలో వృద్ధాప్యానికి సిద్ధం కాకపోవడమే అసలు ప్రమాదం. భారతదేశం యువ భారతం అనే గతపు గుర్తింపును మాత్రమే నమ్ముకుని ముందుకు సాగలేం. రేపటి వృద్ధ భారతంను దృష్టిలో పెట్టుకుని ఈ రోజే ఆరోగ్యం, పింఛన్లు, దీర్ఘకాలిక సంరక్షణ, ఉపాధి, సామాజిక భద్రత, పట్టణ ప్రణాళిక, కుటుంబ సహాయక వ్యవస్థలకు కొత్త రూపకల్పన చేయాలి. లేకపోతే ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌- సంపన్న దేశంగా మారే ముందే వృద్ధాప్య దేశంగా మారిన విరోధాభాసాన్ని ఎదుర్కోవాల్సి రావచ్చు. కాబట్టి ఇప్పటి నుంచే మేల్కొని, జనాభా మార్పును భారంగా కాకుండా ముందస్తు ప్రణాళికకు సంకేతంగా చూడాలి. యువభారతం నిర్మాణంతోపాటు గౌరవప్రదమైన వృద్ధ భారత నిర్మాణానికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. అదే సమగ్ర అభివృద్ధికి నిజమైన అర్థం.

## ఎగుమతిదారులకు ప్రోత్సాహకాలు..!

### యుఎస్ టారిఫ్‌ల వేళ కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ :

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ట్రంప్ టారిఫ్‌లతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలోనే భారత ఎగుమతిదారులకు మద్దతునిచ్చేలా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టనుందని రిపోర్టులు వస్తోన్నాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తోందనే అక్కసుతో భారత్‌పై ట్రంప్ 50 శాతం టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఈ అధిక టారిఫ్‌ల వల్ల వస్త్రాలు, జౌళి ఉత్పత్తులు, ఆభరణాలు, రత్నాలు, వ్యవసాయ, మత్స్య సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోన్న నేపథ్యంలో కేంద్రం ప్రోత్సాహక చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా చిన్న ఎగుమతిదారులు ఎదు ర్కొంటున్న ద్రవ్య పరిమితులను పరిష్కరించాలని కేంద్రం యోచన. అదే విధంగా కంపెనీలపై నిర్వహణ భారం తగ్గించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఎగుమతులకు సంబంధించిన రంగాల్లో ఉద్యోగ భద్రతను కల్పించడం, ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను అన్వేషణకు మద్దతునిచ్చేలా కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని సమాచారం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా దాదాపు 20 శాతంగా ఉంది.

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

2.15 శాతం వాటా విక్రయం

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

# కంపెనీలు జిఎస్‌టి ఫలాలను బదిలీ చేయాలి

### ప్రతీ రూపాయి వినియోగదారుడికి చేరాలి

### వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్

న్యూఢిల్లీ :

జిఎస్‌టి కౌన్సిల్ తగ్గించిన పన్ను రేట్లను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆదా అయిన ప్రతీ రూపాయిని వినియోగదారులకు అందించాలన్నారు. అదే విధంగా దేశీయ ఉత్పత్తులకు ఎక్కువ ప్రచారం కల్పించాలని సూచించారు. భారతీయుల కష్టార్జితంతో ఇక్కడి భూమిలో పండిన ఉత్పత్తులకు మద్దతును అందించాలన్నారు. స్వదేశీ ఉత్పత్తులు దేశంలోని ప్రతీ మూలకు చేరినప్పుడు అవి ఆర్థిక విలువతో పాటు దేశ స్వావలంబనను సూచిస్తాయన్నారు. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శ్లాబులకు పరిమితం చేస్తూ బుధవారం జిఎస్‌టి కౌన్సిల్ తీర్మాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పియూష్ గోయల్ తగ్గిన రేట్లను వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలకు, విక్రేతలకు సూచించారు.

### రుణాల విస్తరణకు డిమాండ్ : ఎస్‌బిఐ ఛైర్మన్

జిఎస్‌టి కౌన్సిల్ పన్ను రేట్లను 5 శాతం, 12 శాతానికి పరిమితం చేయడం పరోక్ష పన్ను సంస్కరణల్లో ఒక మైలురాయి అని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అన్నారు. గతంలో 12 శాతం, 18 శాతం పన్ను విధించబడిన గృహోపకరణాలు ఇప్పుడు 5 శాతంలోకి వచ్చాయన్నారు. ఇది తక్కువ ఆదాయం కలిగిన వారికి ఉపశమనం అందిస్తుందన్నారు.. ఎక్కువ వినియోగ శక్తితో, డిమాండ్, రుణ విస్తరణ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదం చేయనుందని సిఎస్ శెట్టి అన్నారు. బీమా రంగం తక్కువ ప్రీమియంతో మెరుగైన రక్షణ కవరేజీ సహా బీమా వినిమయం విస్తరణకు దోహదం చేయనుందన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జిడిపి వృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.

### నిర్మాణ వ్యయం తగ్గనుంది : అన్‌రాక్

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిలో మార్పులు చేస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా రియల్ ఎస్టేట్‌కు ఊతం లభించనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. నిర్మాణ రంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబులను మార్చడం ద్వారా ముడి సరుకుల వ్యయం తగ్గనుందని ఆన్‌రాక్ గ్రూప్ ఛైర్మన్ అనుజ్ పూరి పేర్కొన్నారు. సిమెంట్‌పై పన్నులు తగ్గడం ద్వారా నిర్మాణ వ్యయం 3-5 శాతం వరకు తగ్గనుందన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

### ప్రభావం చూపని జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు

ముంబయి :

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబుల తగ్గింపు మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలహీనతలు, అమెరికా టారిఫ్‌ల భయాలు ఇప్పటికీ ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. జిఎస్‌టి శ్లాబులను 5, 12 శాతాలకు తగ్గించడం ద్వారా మార్కెట్లు పరుగులు పెడతాయని ప్రభుత్వ వర్గాలు ఊహించినప్పటికీ.. ఆచరణలో భిన్నంగా ట్రేడింగ్ అవుతోన్నాయి. గురువారం, శుక్రవారం సెషన్‌లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పడిపోతూ చరిత్రలోనే ఎప్పుడూ లేని కనిష్ట స్థాయి 88.27కు దిగజారింది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు మిశ్రమంగా నమోదయ్యాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 7.25 శాతం తగ్గి 80,710.76 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,641 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లోనూ సెన్సెక్స్ 150 పాయింట్ల ర్యాలీతో సరిపెట్టుకుంది. వారాంతం సెషన్‌లో బిఎస్‌ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండిస్టీస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ షేర్లు అధికంగా నష్టపోయాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.20 శాతం, స్మాల్ క్యాప్ 0.19 శాతం చొప్పున పెరిగాయి. ఆటో రంగం 1.125 శాతం, లోహ రంగం 0.68 శాతం, మీడియా 0.59 శాతం చొప్పున పెరగ్గా.. ఐటి రంగం ఏకంగా 1.44 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఎఫ్ఎంసిజి 1.42 శాతం, రియాల్టీ 1.16 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.



# ప్రమాణాలు కాదు.. ప్రాణాలు కాపాడే రహదారులే లక్ష్యం

## 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ /గుజరాత్ (ఏక్తానగర్), సెప్టెంబర్ 6 ( అన్వేషనేత్రం):**

రహదారి భద్రతకు సంబంధించిన ప్రమాణాలు, మార్గదర్శకాలు రూపొందించడం మాత్రమే సరిపోదని, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేసి ప్రాణాలు కాపాడే సురక్షిత రహదారులను నిర్మించడమే అసలు లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. 2030 నాటికి దేశంలో రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏక్తానగర్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న చింతన్ శివిర్--2026 రెండో రోజు కార్యక్రమంలో 'ప్రమాణాల నుంచి అమలు వరకు సురక్షిత రహదారుల రూపకల్పన' అంశంపై జరిగిన ప్రత్యేక సమావేశానికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించి కీలకోపన్యాసం చేశారు. రహదారి భద్రతపై చర్చకు నాయకత్వం వహించే అవకాశం కల్పించిన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రహదారి భద్రతను కేవలం ఇంజినీరింగ్ అంశంగా చూడకుండా ప్రత్యేక వృత్తిపరమైన విభాగంగా పరిగణించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. స్వీడన్ అమలు చేస్తున్న 'విజన్ జీరో' విధానం నుంచి భారత్ ఎంతో నేర్చుకోవచ్చన్నారు. రహదారిపై ఒక్క మరణం లేదా తీవ్ర గాయం కూడా ఆమోదయోగ్యం కాదన్న విధానాన్ని దేశ పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయాలని సూచించారు. ఆస్ట్రేలియా అనుసరిస్తున్న 'సురక్షిత వ్యవస్థ' విధానం మానవ తప్పిదాలను పరిగణనలోకి తీసుకుని రహదారులు, వాహనాలు, వేగ పరిమితులను రూపొందిస్తోందని వివరించారు. అమెరికా రహదారి భద్రతా విధానాల్లోని సాంకేతిక మార్గదర్శకాలను కూడా భారత పరిస్థితులకు అనుగుణంగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు.

**బ్లాక్‌స్పాట్లు గుర్తించడం కాదు.. శాశ్వత పరిష్కారం చూపాలి**

ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి బ్లాక్‌స్పాట్లుగా ప్రకటించడం మాత్రమే పరిష్కారం కాదని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో శాశ్వత ఇంజినీరింగ్ పరిష్కారాలను అమలు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. రహదారి ప్రమాదాలపై నిర్ణయాలు మరింతగా గణాంకాల ఆధారంగా ఉండాలని సూచించారు. రహదారి భద్రత తనిఖీలను ఒక్కసారి నిర్వహించి వదిలేయకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని అన్నారు. రూపకల్పన దశలో, నిర్మాణ సమయంలో, రహదారి ప్రారంభానికి ముందు, ప్రారంభించిన తర్వాత కూడా భద్రతా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కీలక రహదారులు ప్రారంభించే ముందు భద్రతా ప్రమాణాలు పూర్తిగా అమలయ్యాయా లేదా పరిశీలించేందుకు స్వతంత్ర రహదారి భద్రతా అంబుడ్స్‌మన్ లేదా భద్రతా ప్రాధికార సంస్థ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

**భూసేకరణతోనే భద్రతకు బాట**

రహదారుల నిర్మాణంలో భూసేకరణ, రహదారి హక్కు మార్గం అందుబాటులో ఉండటం అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. సరైన కూడళ్లు, తగినంత దృశ్యమానత, సర్వీసు రహదారులు, పాదచారుల సౌకర్యాలు కల్పించాలంటే అవసరమైన మేర భూమి అందుబాటులో ఉండాలని చెప్పారు. అనియంత్రిత మధ్య విభాగం తెరవడాలు, ఇళ్లకు లేదా వాణిజ్య సంస్థలకు నేరుగా ఇచ్చే ప్రవేశ మార్గాలు, సరిగా రూపకల్పన చేయని కూడళ్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలవుతున్నాయని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై పాదచారుల దాటింపు మార్గాలు, కాలిబాటలు, బస్సు నిలుపుదొడ్లు, విద్యుత్ దీపాలు, సూచిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.

**నిర్మాణ నాణ్యత కూడా రహదారి భద్రతలో భాగమే**

రహదారి రూపకల్పన ఎంత సురక్షితంగా ఉన్నా నిర్మాణ నాణ్యత లోపిస్తే ప్రయోజనం ఉండదని మంత్రి అన్నారు. నాణ్యత నియంత్రణ, పర్యవేక్షణ, రహదారి గీతలు, సూచిక బోర్డులు, ఢీకొనకుండా రక్షణ కవచాలు, మురుగునీటి పారుదల వ్యవస్థ, రహదారి ఉపరితల నాణ్యతపై నిరంతర



పర్యవేక్షణ అవసరమన్నారు. నిర్మాణం, నిర్వహణ సమయంలో పనిస్థల భద్రతకు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్మికులు, వాహనదారుల భద్రత కోసం సరైన ట్రాఫిక్ నిర్వహణ ప్రణాళికలు, అడ్డంకులు, వెలుగులు, హెచ్చరిక బోర్డులు, సురక్షిత మళ్లింపు మార్గాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

**సాంకేతికతతో ప్రమాదాలను ముందే గుర్తించాలి**

తెలివైన రవాణా వ్యవస్థలు, సీసీ కెమెరాల నిఘా, ప్రమాద గుర్తింపు వ్యవస్థలు, వేగ పర్యవేక్షణ, భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారిత భద్రతా పటాలు, డ్రోన్లు, డిజిటల్ రహదారి వివరాల వినియోగాన్ని విస్తృతం చేయాలని కోమటిరెడ్డి సూచించారు. 'రూపకల్పనలో భద్రత.. నిర్మాణంలో భద్రత.. నిర్వహణలో భద్రత.. రహదారి జీవితకాలమంతా భద్రత' అనే విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఎన్‌హెచ్-65పై మంత్రి ఆందోళన**

హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి--65పై తరచూ జరుగుతున్న ప్రమాదాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మార్గంలో 17 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి వంతెనలు, పైవంతెనల నిర్మాణం చేపడుతున్నప్పటికీ ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసల రహదారిపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 6о2 వరుసలుగా రహదారిని విస్తరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్-65 విస్తరణ అంశాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లామని, త్వరలో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ విస్తరణ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.

**దేశంలో 2023లో 1.72 లక్షల రోడ్డు ప్రమాద మరణాలు**

2023లో దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 1,72,890 మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 23,652 మంది, తమిళనాడులో 18,347 మంది, మహారాష్ట్రలో 15,366 మంది, మధ్యప్రదేశ్‌లో 13,798 మంది, కర్ణాటకలో 12,321 మంది మృతిచెందారని వివరించారు. తెలంగాణలో 7,660 మంది ప్రాణాలు కోల్పోయారని, దేశవ్యాప్తంగా నమోదైన రోడ్డు ప్రమాద మరణాల్లో ఇది 4.4 శాతమని తెలిపారు. దేశంలోని తొలి పది రాష్ట్రాల్లోనే దాదాపు 74 శాతం రోడ్డు ప్రమాద మరణాలు నమోదవుతున్నాయని చెప్పారు.

**ఐదు అంశాలపై సమష్టి దృష్టి**

చింతన్ శివిర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు ప్రధాన అంశాలపై సమష్టిగా దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. రహదారులను భద్రతను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేయడం, నిర్మాణంలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, నిర్వహణలో భద్రతను నిర్ధారించడం, గణాంకాలు--సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం, నిరంతరం సమీక్షిస్తూ భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం ముఖ్యమన్నారు. 'ఎన్ని కిలోమీటర్ల రహదారి నిర్మించాం?' అన్నది కాకుండా 'ఎన్ని ప్రాణాలను కాపాడగలిగాం?' అన్నదే రహదారి ప్రాజెక్టుల విజయానికి అసలైన కొలమానం కావాలని కోమటిరెడ్డి అన్నారు. వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు, సైకిల్‌దారులు, ద్విచక్ర వాహనదారులు, హైవేల వెంట నివసించే ప్రజలు సురక్షితంగా ప్రయాణించేలా రహదారులను నిర్మించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో పనిచేస్తే వేగవంతమైన, సమర్థవంతమైన ప్రయాణంతో పాటు ప్రతి ప్రయాణం సురక్షితంగా ఉండే భవిష్యత్తును నిర్మించగలమని మంత్రి అన్నారు. "ఈ రోజు నిర్మించే ప్రతి కిలోమీటర్ రహదారి రాబోయే తరాలకు కూడా సురక్షితంగా ఉండాలి. ప్రమాణాల నుంచి అమలుకు.. అమలు నుంచి మెరుగైన పనితీరుకు మన ప్రయాణం కొనసాగాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ముఖ్య ఇంజినీర్ (జాతీయ రహదారులు) ధర్మారెడ్డి, ముఖ్య ఇంజినీర్ (ఆర్‌ఆర్‌ఆర్--సీఆర్‌ఐఎఫ్) వసంత్‌నాయక్, ముఖ్య ఇంజినీర్ (రాష్ట్ర రహదారులు--హెచ్‌ఏఎం) బి.వెంకటేశ్వరరావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రత్యేక కార్యదర్శి వినయ్‌కుమార్ రాజావత్, సంయుక్త కార్యదర్శి సీహెచ్.సింగ్, భారత రహదారుల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గుప్తా, ఐఐటీ కాన్పూర్ డీన్ నితిన్ సక్సేనా, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ వెంకటేశ్ బాలసుబ్రమణియన్, ఎన్‌హెచ్‌ఐడీసీఎల్ సాంకేతిక విభాగం డైరెక్టర్ అమరేంద్రకుమార్ పాల్గొన్నారు. చీనా× ఛైర్మన్ సంతోష్‌యాదవ్, కేంద్ర రోడ్డు రవాణా శాఖ కార్యదర్శి ఉమాశంకర్ కూడా హైదరాబాద్--విజయవాడ ఎన్‌హెచ్-65 అంశంపై చర్చించారు.

## ఓటు బచావో.. దేశ్ బచావో నినాదంతో ఇండియా కూటమి లాంగ్ మార్చ్.. కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాష్

**నల్లగొండ, సెప్టెంబర్ 6 ( అన్వేషనేత్రం):**

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు బచావో.. దేశ్ బచావో నినాదంతో ఇండియా కూటమి ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ పట్టణంలో లాంగ్ మార్చ్ నిర్వహించారు. డైట్ ఐటీఐ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాష్ నేతృత్వం వహించారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ పాల్గొన్నారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీ, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది పేదల ఓట్లను తొలగించారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని విమర్శించారు. జ్ఞానేశ్ కుమార్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలను సుప్రీంకోర్టు కూడా తప్పుబట్టిందని వారు పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను వెంటనే తొలగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. తొలగించిన పేదల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. రాజ్యాంగ విలువలను విస్మరించి అధికారమే లక్ష్యంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని, మోదీ, అమిత్‌షా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పోరాటం చేస్తామని ప్రకటించారు. ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తిని నిర్వీర్యం చేశారంటూ విమర్శిస్తూ, బీజేపీకి దేశాన్ని పాలించే హక్కు లేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేశ్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగోని మాధవి, రాష్ట్ర నాయకురాలు సుకన్య, తెలంగాణ జన సమితి నాయకులు గుండెబోయిన నాగేశ్వర్‌రావు, పులి పాపయ్య, జగన్నాథం, శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గజ్జి రవి, బొమ్మిడి నాగేశ్, బొంగరాల నరసింహ, బీఎన్‌చారి, వెంకన్న, అక్కెనపల్లి అంజి, బొమ్మపాల అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎడ్ల ప్రవీణ్, గథగోని కొండయ్య, లింగాల వెంకన్న, గాయం శామ్‌సుందర్‌రెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, ఎండీ ముంతాజ్‌అలీ, మేకల రాజేందర్‌రెడ్డి, పోసిరెడ్డి సంతోష్‌రెడ్డి, పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, చింతమల్ల వెంకటయ్య, ఈద శేఖర్, ఇటుకలపాటి మధుప్రసాద్, కాటం వెంకన్న, బాలం మహేశ్, దగ్గే వెంకన్న, చంద్రశేఖర్, రామావత్ రమేశ్, వనం అబ్బయ్య, సాయికుమార్, గంజి కార్తీక్, ఎండీ అజీజ్, ఎండీ రఫీ, అనుముల ఆంజనేయులు, భయ్యా గణేశ్, భయ్యా శివ, అంతటి సందీప్, ఆకటి సైదులు, కోరే శివ, వవిల్ల దేవదాస్, ఈద భాస్కర్, గన్నపురం మహేశ్, అనంత సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బిడ్డకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**తెలంగాణ పద్మశాలి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :06 ( అన్వేషనేత్రం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ కోటలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పదవిని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కూతురు డాక్టర్ పవిత్ర వాణి కి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్ప శ్రీనివాసరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మీడియా ద్వారా కోరడం జరిగింది.

మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కస్తూరి బజారులోని అప్పం వీరయ్య స్మారక భవనంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం( టి ఆర్ పి ఎస్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 30వ తేదీన సిరిసిల్ల బహిరంగ సభలో పద్మశాలి కులస్తులకు సరైన గౌరవం గుర్తింపు ఇస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు బ డుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిస్వార్థంతో తన చివరి క్షణాల వరకు ప్రత్యేక కొరకు పోరాటం చేసిన త్యాగశీలి గొప్ప నాయకుడు, తెలంగాణ రాష్ట్ర రాష్ట్రం కొరకు తన మంత్రి పదవి కి రాజీనామా చేసిన తొలి ఉద్యమ నాయకుడు అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణి కి గవర్నర్ కోట లో ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని తెలంగాణ పద్మశాలి సమాజం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగానికి వారి కుటుంబం నుండి ఉన్న ఏకైక కుమార్తె కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కొండా లక్ష్మణ్ బాపూజీ గౌరవించాలని బాపూజీ కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ సమాజానికి చేసిన త్యాగానికి సేవలకు గుర్తింపుగా ఉంటుందని, బాపూజీ ఒక పద్మశాలి కులస్తులకే కాదు యావత్ తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు నాయకుడని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. బాపూజీ కుమార్తె కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి నట్లయితే వారి పవిత్ర ఆత్మకు ఘనమైన నివాళులు అర్పించిన వారం అవుతాం అని అన్నారు.

ఈ పత్రికా సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నర్సింహ, జిల్లా

ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, కౌన్సిలర్ నాగుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పొన్నం వెంకన్న, యలగందుల సుదర్శన్, చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి జీవనపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ య లగందుల సాయి, మిట్ట కోలా యుగంధర్, బాల్నే క్రాంతి, పోట్ట బత్తుల గోవర్ధన్, పులిపాటి వెంకటేశ్వర్లు, చేపూరి లక్ష్మణ్, యాన్నం ఉమేష్, రాపోలు ఉపేందర్, వోల్టాస్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ను అడ్డుకుంటున్న గురు శిష్యులు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు

### రెండో రోజు దీక్షా శిబిరంలో కూర్చున్న బీజేపీ నాయకులు.

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :06 ( అన్వేషనేత్రం):**

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ను రాకుండా అడ్డుకుంటున్న గురు శిష్యులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు ద్రోహులేనని, వీరితోపాటు మాజీ మంత్రి నల్లగొండ జిల్లా ఇలాకాలో జానారెడ్డి సైతం అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు మండిపడ్డారు.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూర్యాపేటకు బుల్లెట్ రైలు స్టేషన్‌ను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అలైన్‌మెంట్‌ను మారుస్తూ పంపిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని, మొదటి రెండు ప్రతిపాదనల ప్రకారమే సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గత 54 రోజులుగా బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తోంది. ఈ ఉద్యమంలో భాగంగా వరుసగా రెండో రోజు కూడా బీజేపీ శ్రేణులు దీక్షా శిబిరంలో కూర్చుని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు.మంగళవారం దీక్షా కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దీక్షలో కూర్చున్న రూరల్, పెన్‌పహాడ్ మండలాల నాయకులకు ఆయన పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా ప్రజల పట్ల అవలంబిస్తున్న పక్షపాత, నిరంకుశ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కేంద్ర ప్రభుత్వం మొదట రూపొందించిన ఒకటి, రెండు అలైన్‌మెంట్ల ప్రకారం బుల్లెట్ ట్రైన్ మార్గం జాతీయ రహదారి 65 కి సమాంతరంగా చౌటుప్పల్, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్ళాల్సి ఉంది. దీని ప్రకారం సూర్యాపేటకు స్టేషన్ కూడా మంజూరైంది. కానీ, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సూర్యాపేటను నిర్వీర్యం చేయడానికి, రూటును మార్చి మూడవ ప్రతిపాదనను (ఫ్యూచర్ సిటీ, హాలియా, వాడపల్లి మీదుగా) కేంద్రానికి పంపి సూర్యాపేట ప్రజల నోటికాడి కూడును లాగేసుకుంటోంది.. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల రియల్ ఎస్టేట్ లాభాల కోసమే అలైన్మెంట్ నూ మారుస్తున్నారని పేర్కొన్నారు.

**కేంద్రం ఇస్తుంటే, రాష్ట్రం అడ్డుపడుతోంది**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేటకు ఇప్పటివరకు సరైన రైల్వే కనెక్టివిటీ లేదనే విషయాన్ని గుర్తించి, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు న్యాయం చేస్తూ స్టేషన్ మంజూరు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాజకీయ స్వార్థంతో రూట్ మార్పు ప్రతిపాదనలు పంపి అడ్డుపడుతోందని ధ్వజమెత్తారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెబుతాం**

ఈ అలైన్‌మెంట్ మార్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక అధికార పార్టీ నాయకులు తమ వైఖరిని తక్షణమే స్పష్టం చేయాలి. సూర్యాపేట ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, రాబోయే గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సుధా బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేశ్ సాయంత్రం దీక్షలు కూర్చున్న వారికి పళ్ళ రసాలు ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రమణాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, డేవిడ్ కుమార్, జర్నలిస్టు లు భూపతి రాములు ,కందుకూరు యాదగిరి, వెలుగు వనిత, శోభ,మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్ ,అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మండల అధ్యక్షులు మాదవరపు అనిల్, సర్పంచ్ సుందరి రామారావు, బిజెపి నాయకులు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ ఆర్థిక సాయం అందజేత..ఎమ్మెల్యే

నాగార్జునసాగర్, అన్వేషనేత్రం: త్రిపురారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనుముల జానకిరామ్ రెడ్డి ఇటీవల మరణించారు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి

శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన, ఆవిరెండ్ల సైదమ్మ కి ఇటీవల అనారోగ్యంతో రెండు కాళ్లు తీసివేశారు.వారిని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వీరి ఇరువురికి 5,000/-రూపాయలు చొప్పున చేయూతగా ఆర్థిక సహాయంగా అందజేసిన,స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

**నాగార్జునసాగర్, అన్వేషనేత్రం :**

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం పరిధిలోని డొక్కల బాయి తండా నుండి శాంతినగర్ వరకు రోడ్డు అత్యంత అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల ఆయా గ్రామాల మీదుగా ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గ్రహించిన నల్గొండ జిల్లా డిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌరవ శ్రీ సాగర్ రెడ్డి వెంటనే స్పందించారు.

ప్రజల రవాణా కష్టాలను తీర్చేందుకు ఆయన తన సొంత నిధులతో రోడ్డు మరమ్మతు పనులను దగ్గరుండి చేయిస్తున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ, ప్రయాణికుల కష్టాలను తీర్చిన సాగర్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజలు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# సుజానమ్మ మృతదేహానికి నివాళులు: మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**నాగార్జునసాగర్, అన్వేషనేత్రం:**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మచ్చ సుజానమ్మ మృతదేహానికి నివాళులర్పించిన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి హాలియా మున్సిపాలిటీ 7వ వార్డు సాగర్ రోడ్‌కు చెందిన మచ్చ సుజానమ్మ మరణవార్త తెలుసుకున్న హాలియా మున్సిపాలిటీ చైర్మన్ గౌ.శ్రీ.చింతల చంద్రారెడ్డి గారు వారి నివాసానికి చేరుకుని, మచ్చ సుజానమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మచ్చ సుజానమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్ గారు, వరకాల శ్రీనివాస్, పోలె మధు తదితరులు పాల్గొన్నారు.

## సత్యా గ్రహ దీక్షలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ నాయకులు

**హైద్రాబాద్,అన్వేషనేత్రం :**

సోమవారం సివిల్ సప్లయ్స్ మరియు ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,ఏఐసీసీ సభ్యులు, నల్గొండ -ఖమ్మం -వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీయుత గౌరవనీయులు టైగర్ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మిద్దెల. జితేందర్ ఆధ్వర్యంలో, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ,సర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలు, ఓటు చోరీ అంశం కు నిరసనగా జ్ఞానేష్ కుమార్ రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ లో జరిగిన సత్యా గ్రహ దీక్షలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి.మాణిక్యం ఈ నిరసన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ ప్రధాన కార్యదర్శి కోడి. వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ సేవాదల్ ఉపాధ్యక్షులు పంతం. నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ సేవాదల్ కార్యదర్శి శంసున్ , సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు వంశీ, చ?వేంల,పెంపాడ్ ,సూర్యాపేట, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ సేవాదల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓట్ల చోరీపై కలెక్టరేట్ వద్ద భారీ నిరసన

**సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్.**

**భువనగిరి, అన్వేషనేత్రం అక్టోబర్ 6 :**

ఎఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న “సేవ్ డెమోక్రసీ వీక్” కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన “ఓట్ల చోరీ” ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా పారదర్శకత, జవాబుదారీతనం ఉండాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి : కలెక్టర్ అంకిత్

**-విద్య, వసతులు, భోజన సదుపాయాలపై కస్తూరిబా విద్యాలయంలో తనిఖీ**

**- నీట్ కోచింగ్‌తో విద్యార్థులకు మెరుగైన -**

**- శిక్షణ - విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

పాల్వంచ అన్వేషనేత్రం: కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అందుతున్న విద్యా బోధన, నీట్ కోచింగ్, విద్యార్థుల హాజరు, పరీక్షల నిర్వహణ, మౌలిక వసతులు, భోజన సదుపాయాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు. తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ముందుగా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల హాజరు నమోదును పరిశీలించారు. పాఠశాలలో బోధనా కార్యక్రమాలు సక్రమంగా కొనసాగుతున్నాయా, ఉపాధ్యాయుల హాజరు ఎలా ఉంది, విద్యార్థుల హాజరు శాతం ఎంత అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, గైర్హాజరయ్యే విద్యార్థుల వివరాలను నమోదు చేసి, అవసరమైన సందర్భాల్లో వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు ఏ సబ్జెక్టుకు పరీక్ష రాస్తున్నారో అడిగి తెలుసుకోగా, కెమిస్ట్రీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. పరీక్షల అనంతరం విద్యార్థులకు నిర్వహిస్తున్న అధ్యయన కార్యక్రమాల గురించి కూడా కలెక్టర్ ఆరా తీశారు. నీట్ కోచింగ్‌లో భాగంగా విద్యార్థులకు సాయంత్రం 3.45 గంటల నుంచి 6.00 గంటల వరకు అదనపు బోధనా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ తరగతుల్లో కెమిస్ట్రీ, ఫిజిక్స్, బోటనీ, జువాలజీ తదితర సబ్జెక్టుల్లో బోధన అందిస్తున్నట్లు వివరించారు. నీట్ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు సమర్థవంతంగా సన్నద్ధమయ్యేలా అదనపు తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలలోని 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. విద్యార్థులు ఏ తరగతిలో చదువుతున్నారు, ఆరోజు ఏ సబ్జెక్టుకు పరీక్ష రాశారు, పరీక్ష ఎలా జరిగింది, తదుపరి పరీక్ష ఏ సబ్జెక్టులో ఉంది వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సామాజిక శాస్త్రం, గణితం తదితర సబ్జెక్టుల పరీక్షలకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు తెలిపారు. ఎస్.ఎ-1 పరీక్షల్లో 80 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులతో మాట్లాడిన సందర్భంగా వారి చదువుపై ఆసక్తి, పరీక్షలకు సన్నద్ధమవుతున్న తీరు, తరగతుల నిర్వహణపై కలెక్టర్ ఆరా తీశారు. పరీక్షలు పూర్తయిన అనంతరం తదుపరి పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదువుకోవడంతో పాటు పరీక్షలకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని పేర్కొన్నారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య, తరగతుల వారీగా విద్యార్థుల సంఖ్యను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మొత్తం 355 మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని కూడా ఆయన అడిగి తెలుసుకుని, విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారి విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

అనంతరం విద్యాలయంలోని కిచెన్ షెడ్డును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ ఆహారం అందిస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించి, వాటి నాణ్యత, పరిమాణం, పరిశు భ్రతను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సరుకులు, కూరగాయలు,వంటగది పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత ప్రమాణాలను

పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వంట ప్రక్రియ నుంచి భోజనం వడ్డించే వరకు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందేలా సంబంధిత సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. గత సంవత్సరం నాబార్డ్ నిధుల ద్వారా మంజూరైన నిధులతో నూతనంగా నిర్మించిన అదనపు కిచెన్ షెడ్డును కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలు, ప్రస్తుతం షెడ్డును ఏ విధంగా వినియోగిస్తున్నారనే విషయాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నిర్మించిన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా బోధనతో పాటు నాణ్యమైన వసతులు, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం, అదనపు శిక్షణ అందించడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు.

# వన్యప్రాణులకు ఉచ్చులేనా.. అటవీశాఖ నిఘా ఎక్కడ?

**కేటీపీఎస్ ఎదురుగా విద్యుత్ ఉచ్చులు.. నలుగురు పట్టివేత**

**అడవి పంది ఆచూకీపై అనుమానాలు.. అసలు వేటగాళ్లెవరు?**

**గత ఘటనల నుంచి పాఠాలెక్కడ..? వరుస ఘటనలపై పర్యవేక్షణ లోపాల ఆరోపణలు**

**ఒక్కో ఘటన తర్వాత స్పందించడమేనా.. ముందస్తు నిఘా ఎక్కడ?**

**పాల్వంచ అన్వేషనేత్రం :-**

వన్యప్రాణుల వేటకు విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసిన ఘటన మరోసారి పాల్వంచ పరిసరాల్లో కలకలం రేపింది. కేటీపీఎస్ ఎదురుగా ఉన్న జామాయిల్ తోటలో విద్యుత్ తీగలతో ప్రాణాంతక ఉచ్చులు ఏర్పాటు చేసిన ఘటనలో నలుగురిని అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే నలుగురిని పట్టుకోవడంతోనే కేసు ముగిసిపోతుందా? లేక ఈ వేట వెనుక ఉన్న అసలు వ్యక్తులు, వన్యప్రాణుల అక్రమ రవాణా వ్యవహారం, గతంలో జరిగిన ఇలాంటి ఘటనల మూలాలను అధికారులు వెలికితీస్తారా? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

**ప్రాణాంతక ఉచ్చు.. ఎవరికి?**

వన్యప్రాణులను పట్టుకునేందుకు విద్యుత్ తీగలను ఉపయోగించడం అత్యంత ప్రమాదకరమైన పద్ధతి. అడవి జంతువు చిక్కుకోవాల్సిన ఉచ్చులో మనిషి చిక్కుకుంటే ప్రాణాలకే ముప్పు. కేటీపీఎస్ వంటి రాకపోకలు ఉండే ప్రాంతానికి సమీపంలోనే ఇలాంటి ఉచ్చులు ఏర్పాటు కావడం ఆందోళన కలిగిస్తోంది.అసలు ఈ ఉచ్చులు ఎప్పుడు ఏర్పాటు చేశారు? విద్యుత్ సరఫరా ఎక్కడి నుంచి తీసుకున్నారు? వేటకు ఉపయోగించిన సామగ్రి ఎవరిది? నలుగురే ఇందులో పాల్గొన్నారా? వారి వెనుక మరెవరైనా ఉన్నారా? గతంలో కూడా ఇదే ప్రాంతంలో వేట జరిగిందా? అనే ప్రశ్నలకు దర్యాప్తులో సమాధానాలు రావాల్సి ఉంది.

**అడవి పంది ఏమైంది?**

ఈ ఘటనలో అత్యంత కీలకంగా మారిన మరో అంశం అడవి పంది ఆచూకీ. ఉచ్చులో అడవి పంది చిక్కినట్లు సమాచారం ఉంటే.. ఆ తర్వాత దాని పరిస్థితి ఏమిటన్నది తేలాల్సి ఉంది.జంతువు ఉచ్చులో చిక్కిందా? చిక్కితే అక్కడే మృతి చెందిందా? ఎవరైనా అక్కడి నుంచి తరలించారా? తరలిస్తే ఎక్కడికి తీసుకెళ్లారు? అనే వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. వన్యప్రాణి ఆచూకీని నిర్ధారించకుండా కేవలం ఉచ్చు ఏర్పాటు చేసిన వారిని పట్టుకోవడంతో కేసు పూర్తి అయినట్లు భావిస్తే అసలు వ్యవహారం వెనుకబడిపోయే అవకాశం ఉంది.గత ఘటనలు గుర్తున్నాయా? పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలో వన్యప్రాణుల వేట, ఉచ్చుల ఘటనలు గతంలోనూ వెలుగులోకి వచ్చాయి. మాధారం అటవీ ప్రాంతంలో వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులో గర్భిణీ దుప్పి చిక్కుకున్న ఘటన అప్పట్లో చర్చనీయాంశమైంది. మరో ఘటనలో నకిరేపేట ప్రాంతంలో విద్యుత్ ఉచ్చుకు బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ ప్రాణాలు కోల్పోయిన ఘటన అటవీ ప్రాంతాల్లో విద్యుత్ ఉచ్చుల తీవ్రతను స్పష్టం చేసింది.అదే సమయంలో బూర్గంపహాడ్ ప్రాంతంలో చిరుత చర్మం, గోర్లు స్వాధీనం చేసుకున్న ఘటన కూడా వన్యప్రాణుల వేటపై అనుమానాలను పెంచింది. ఒక్కో ఘటన వెలుగులోకి వచ్చినప్పుడు అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. ఇలాంటి ఘటనలకు ముందుగానే అడ్డుకట్ట వేసే స్థాయిలో నిఘా వ్యవస్థ పనిచేస్తుందా? అన్నదే అసలు ప్రశ్న.

**ఘటన తర్వాతే నిఘా ఎందుకు?**

వన్యప్రాణుల సంచారం ఉండే ప్రాంతాలు, అడవి అంచులు, జామాయిల్ తోటలు, నీటి వనరుల పరిసరాలు వేటగాళ్లకు అనుకూలంగా మారే అవకాశం ఉంది. అలాంటి ప్రాంతాలను గుర్తించి నిరంతర గస్తీ, స్థానిక సమాచార వ్యవస్థ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టాల్సి ఉంటుంది.కానీ ఉచ్చులు ఏర్పాటు చేసిన తర్వాతే గుర్తించడం.. జంతువు చిక్కిన తర్వాతే స్పందించడం.. నిందితులను పట్టుకున్న తర్వాతే కేసు నమోదు చేయడం వరకే వ్యవస్థ పరిమితమైతే వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యం ఎంతవరకు నెరవేరుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.నలుగురితోనే కథ ముగుస్తుందా? ప్రస్తుత ఘటనలో పట్టుబడిన నలుగురి వాంగ్మూలాలు కీలకం కానున్నాయి. వారి ద్వారా వేటకు సంబంధించిన ఇతర వ్యక్తుల వివరాలు బయటకు వస్తాయా? వేటాడిన జంతువులను ఎక్కడికి తరలిస్తున్నారు? ఎవరికైనా విక్రయిస్తున్నారా? గతంలో ఇలాంటి ఘటనల్లోనూ వీరి పాత్ర ఉందా? అనే కోణాల్లో దర్యాప్తు సాగితేనే అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.కేవలం నలుగురిని నిందితులుగా చూపించి కేసును ముగిస్తే.. అసలు వేటగాళ్లు తప్పించుకునే అవకాశం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే ఈ కేసులో అటవీశాఖ దర్యాప్తు తీరు కీలకంగా మారింది.వన్యప్రాణుల రక్షణకు పకడ్బందీ చర్యలేవీ వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ వద్ద ఉన్న సిబ్బంది, బీట్ వ్యవస్థ, గస్తీ బృందాలు, స్థానిక సమాచారం వంటి వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. ముఖ్యంగా విద్యుత్ ఉచ్చుల విషయంలో అటవీశాఖతో పాటు విద్యుత్, పోలీసు శాఖల సమన్వయం అవసరమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఎందుకంటే ఉచ్చు వన్యప్రాణిని లక్ష్యంగా చేసుకున్నా.. అది ఎప్పుడు మనిషి ప్రాణాలను బలితీసుకుంటుందో చెప్పలేని పరిస్థితి. గతంలో అటవీ సిబ్బందే విద్యుత్ ఉచ్చుకు బలైన ఘటన ఉండటం ఈ ప్రమాద తీవ్రతకు నిదర్శనం.ఇప్పుడు అసలు పరీక్ష....ప్రస్తుత ఘటనతో మరోసారి ఒక విషయం స్పష్టమైంది. వన్యప్రాణుల సంరక్షణ అనేది ఘటన జరిగిన తర్వాత కేసు నమోదు చేయడంతో పూర్తయ్యే వ్యవహారం కాదు. వేటకు ముందే నిఘా ఉండాలి.. వేటగాళ్ల కదలికలను గుర్తించాలి.. ఉచ్చులు ఏర్పాటు చేసే అవకాశమే లేకుండా చర్యలు తీసుకోవాలి.ఇప్పుడు కేటీపీఎస్ ఎదురుగా జరిగిన విద్యుత్ ఉచ్చుల ఘటనలో అటవీశాఖ ముందున్న అసలు సవాలు అదే.నలుగురితో కేసు ముగుస్తుందా..?

అడవి పంది ఆచూకీ తేలుతుందా..? వేట వెనుక ఉన్న అసలు వ్యక్తులు బయటపడతారా..?

గత ఘటనలకు ఈ కేసుకు ఏమైనా సంబంధం ఉందా..?

లేక మరో ఘటన జరిగే వరకు వ్యవస్థ మళ్లీ మేల్కొంటుందా..వన్యప్రాణుల రక్షణలో అటవీశాఖ పనితీరుకు ఇప్పుడు ఈ కేసే ఒక పరీక్షగా మారింది. అధికారి ని వివరణ కోరగా డీఆర్ఓ తెలిపిన వివరాల ప్రకారం.. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. సమాచారం అందిన వెంటనే సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి విద్యుత్ తీగలను తొలగించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టామన్నారు. అయితే అక్కడ ఎలాంటి అటవీ జంతువు కనిపించలేదని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలతోపాటు అంగన్వాడీ టీచర్స్ హెలర్స్ కు దసరా సెలవులు ఇవ్వాలి

**యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి. గురాజీ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 10 ( అన్వేషనేత్రం):**

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు దసరా సెలవులు 14 రోజులు ఇవ్వాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి. గురాజీ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. మంగళవారం డి డబ్ల్యు ఓ కార్యాలయ సూపరింటెండెంట్ హుస్సేన్ కు మెమోరాండం అందజేశారు. అనంతరం గురాజీ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రశీ లోనే అతి పెద్ద పండుగ దసరా ను ప్రజలశీతా జరుపుకుంటున్న పరిస్థితి ఉందని అందుకే 14 రోజులు సెలవులు ఇచ్చి టి హెచ్ ఆర్ అవకాశం ఇవ్వాలని అన్నారు. గత సంవత్సరం మాదిరి కాకుండా 14రోజులు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ పండుగ ను పట్టణాలు, గ్రామాల్లో జరుపుకుంటారని బతుకమ్మ ను దృష్టిలో ఉంచుకొని సెలవు లు ఇవ్వాలని యూనియన్ జిల్లా అధ్యక్షురాలుతాటిపాముల. నాగలక్ష్మి, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంతెనపల్లి. సుజాత ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా నాయకులు సోమగాని. రమణ, కలకోట.జ్యోతి, కారింగుల.సావిత్రి, పద్మ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటాలో డా. పెరుమాండ్ల రామకృష్ణ మాదిగకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

**-- గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ తాళ్లపల్లి జాన్సన్**

**అన్వేషనేత్రం,హనుమకొండ , అక్టోబర్ 6 :**

గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ తాళ్లపల్లి జాన్సన్ హైదరాబాద్‌లో ఒక ప్రకటనలో మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రముఖ వైద్యులు, ప్రజాసేవకులు డా. పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన డా. రామకృష్ణ, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజా సమస్యలు, దళిత--బహుజన సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తాళ్లపల్లి జాన్సన్ తెలిపారు.

ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఆయనకు మద్దతుగా సిఫారసు లేఖలు ఇచ్చారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో కేసులు ఎదురైనా పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగారని, గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో తనకు టికెట్ అవకాశం లభించకపోయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తనకు టికెట్ వచ్చినప్పుడు ఎంత కష్టపడతారో అదే స్థాయిలో కష్టపడి పనిచేశారని పేర్కొన్నారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను కాంగ్రెస్ నాయకత్వం గుర్తించాలని కోరారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలు, బలహీన వర్గాలకు నిరంతరం వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్"గా గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజాసేవకు అంకితమై హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా విదేశాల నుంచి కూడా పలు సామాజిక సేవా అవార్డులు లభించాయని తెలిపారు.వైద్య రంగంలో అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమకారుడిగా, దళిత--బహుజన వర్గాల గొంతుకగా పనిచేస్తున్న డా. రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే మాదిగలతో పాటు పేదలు, దళిత--బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించినట్లవుతుందని తాళ్లపల్లి జాన్సన్ పేర్కొన్నారు.కావున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు డా. పెరుమాండ్ల రామకృష్ణ సేవలు, పార్టీ పట్ల ఆయన నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ తాళ్లపల్లి జాన్సన్ విజ్ఞప్తి చేశారు.

# గవర్నర్ కోటాలో డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

**హైద్రాబాద్,అన్వేషనేత్రం :**

తెలంగాణ మాదిగ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడ స్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రముఖ వైద్యులు ప్రజాసేవకుడు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ కు అవకాశం కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలకు తెలంగాణ మాదిగ ప్రజా సమితి అధ్యక్షులు విజ్ఞప్తి చేసినారు మేడ స్వామి మాదిగ మాట్లాడుతూ ఎన్ఎస్ యుఐ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్తానాని ప్రారంభించిన డాక్టర్ పెరుమల్ల రామకృష్ణ గారు ఎన్నో సంవత్సరాలుగా పార్టీలోనే కొనసాగుతూ ప్రసాద్ సమస్యలు పరిష్కరిస్తూ దళిత బహుజన సంక్షేమం కోసం నిరంతర నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు ఎమ్మెల్సీ తో పాటు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి కోసము మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు కూడా డాక్టర్ పెరుమల్ల రామకృష్ణకు మద్దతుగా సిఫారసు చేసినారు ఆయన సేవలను గుర్తించి తగిన రాజకీయ అవసరం కల్పించాలని పేర్కొన్నారు గత ప్రభుత్వములో ఎన్నో కేసులు రాజకీయ ఇబ్బందులు ఎదురైన పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వాటి సిద్ధాంతాలు కట్టుబడి పని చేశారని గత ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యే టికెట్ రాకపోయినా తణుకు వస్తే ఏ విధంగా కష్టపడాలో అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అదే స్థాయిలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసినారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ ప్రజా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు మొగిలి తెలంగాణ మాదిగ ప్రజా సమితి ఉపాధ్యక్షులు సిలువేరు సుధాకర్ గారు మరియు సంఘ నాయకులు బొడ్డు రమణ కొత్తూరు అంజి చిరిపల్లి భరత్ ఎర్ర అనిల్ గడ్డం రిశ్విక్ గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట సీఐని కలిసిన కక్కిరేణి వార్డ్ మెంబర్ వంగాల అవినాష్

**రామన్నపేట,అన్వేషనేత్రం అక్టోబర్ 6 :**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామపంచాయతీ 10వ వార్డు (రంగమ్మగూడెం) కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ వంగాల అవినాష్ సోమవారం రామన్నపేట పోలీస్ స్టేషన్ లో సీఐ మలుగూరి రవి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ రవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంగాల అవినాష్ మాట్లాడుతూ, రామన్నపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ కు న్యాయం కోసం వచ్చే ప్రతి బాధితుడికి, ముఖ్యంగా పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

రామన్నపేట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజా ప్రతినిధిగా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వంగాల అవినాష్ అన్నారు.

# దసరా, సద్దుల బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం.. మాజీ మంత్రివర్యులు కొండ సురేఖ

**హైద్రాబాద్,అన్వేషనేత్రం :**

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలి: మాజీ మంత్రివర్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యురాలు కొండా సురేఖ

రంగలీల మైదానం, ఉర్సు గుట్ట, కరీమాబాద్, ఉర్సు ప్రాంతంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలు, రావణ వధ కార్యక్రమం మరియు సద్దుల బతుకమ్మ పండగ ఏర్పాట్లపై మాజీ మంత్రివర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.దసరా, సద్దుల బతుకమ్మ పండగలకు పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, భక్తులు

తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కొండా సురేఖ సూచించారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే నేపథ్యంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో కూడా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

చూడాలని సూచించారు.అలాగే రావణ వధ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ తీగలు, తాత్కాలిక కనెక్షన్లు, లైటింగ్ వ్యవస్థలను ముందుగానే పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు.ఉత్సవ ప్రాంగణంలో నిరంతర తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, వైద్య సదుపాయాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, అత్యవసర మార్గాలు ముందుగానే గుర్తించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. జనసమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజల భద్రతే మొదటి ప్రాధాన్యతగా అధికారులు పనిచేయాలని, ఏ చిన్న లోపం కూడా పండగ సమయంలో ప్రజలకు ఇబ్బందిగా మారకుండా ముందుగానే గుర్తించి పరిష్కరించాలని కొండా సురేఖ స్పష్టం చేశారు. కార్యక్రమాల నిర్వహణ పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

సద్దుల బతుకమ్మను తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, మహిళలు, చిన్నారులు, వృద్ధులు సురక్షితంగా పండగలో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అధికారుల బాధ్యత అని కొండా సురేఖ అన్నారు.దసరా,

సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ప్రజలందరూ ఆనందంగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత గారు, మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న గారు ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ గారు, ఉత్సవ కమిటీ సభ్యులు, నాగపురి సంజయ్ గారు,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో శాశ్వత మార్పులకు భారీ పెట్టుబడులు"

**పిల్లల పౌష్టికాహారం, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం: భట్టి, ఉత్తమ్**

**60 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించేలా మునగాలలో మెగా కిచెన్**

**ఉత్తమ్, పద్మావతి విజ్ఞప్తితో సింగరేణి నుంచి రూ.9.60 కోట్ల సహకారం**

**వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే గడ్డిపల్లి పాఠశాల పూర్తి చేయాలని ఆదేశం**

హైదరాబాద్,అన్వేషనేత్రం ,అక్టోబర్ 6:
విద్యారంగంలో శాశ్వత మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెడుతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు అందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు మంగళవారం భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు.

రోజూ 60 వేల మందికి పౌష్టిక అల్పాహారం

మునగాల కమ్యూనిటీ కిచెన్ ద్వారా సూర్యాపేట జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టిక అల్పాహారం అందించనున్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ వంటశాలలో ఆహార తయారీ, ప్యాకింగ్, రవాణా, విద్యాసంస్థలకు పంపిణీ వరకు సమగ్ర వ్యవస్థను రూపొందిస్తున్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి చేసిన విజ్ఞప్తుల మేరకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ ప్రాజెక్టుకు రూ.9.60 కోట్ల ఆర్థిక సహకారం అందిస్తోంది.

శంకుస్థాపన కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడం వారి ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడమేనని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను కేవలం ఉచితాలుగా చూడొద్దని సూచించారు. కుటుంబాలను బలోపేతం చేసి, ప్రజలు రాష్ట్రాభివృద్ధిలో మరింత సమర్థంగా భాగస్వాములయ్యేందుకు ఇవి తోడ్పడతాయని వివరించారు.

విద్యతోపాటు పౌష్టికాహారం అవసరం

పిల్లల ఎదుగుదలకు తరగతి గదిలో అందించే విద్యతోపాటు పౌష్టికాహారం కూడా అవసరమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. చిన్న వయసు నుంచే సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం అందితే వారి అభ్యసనానికి తోడ్పడుతుందని చెప్పారు. మునగాల కిచెన్ ద్వారా ప్రారంభంలో దాదాపు 60 వేల మందికి అల్పాహారం అందిస్తామని, భవిష్యత్తులో లబ్ధిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అల్పాహారంతోపాటు పాలు, రాగిజావ అందిస్తామని చెప్పారు.ఆహార నాణ్యత, పౌష్టిక విలువలు, పరిశుభ్రత, సురక్షిత నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని ఉత్తమ్ తెలిపారు. అవసరాలను బట్టి ఎంపిక చేసిన జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అందించేలా కూడా కార్యక్రమాన్ని విస్తరించే అవకాశం ఉందని అధికారులు వివరించారు.విద్యార్థుల సంక్షేమం, హాజరు, అభ్యసన ఫలితాలు, విద్యావకాశాలను మెరుగుపరిచే ప్రభుత్వ ప్రయత్నాలకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందని ఉత్తమ్ అన్నారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా అధికారులు, అమలు భాగస్వాములతో సమన్వయం చేసుకుంటూ కిచెన్ నిర్మాణం, నిర్వహణను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని చెప్పారు.పాఠశాల పనులకు వారాల వారీ ప్రణాళిక

గడ్డిపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. అనుకున్న ప్రకారం ప్రవేశాలు ప్రారంభించేందుకు వీలుగా అధికారులు, నిర్మాణ సంస్థ వారాల వారీగా సమగ్ర పనుల ప్రణాళిక సిద్ధం

చేయాలని సూచించారు. నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయించిన కాలపట్టికకు అనుగుణంగా పనుల పురోగతిని జిల్లా యంత్రాంగం నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఆధునిక తరగతి గదులు, వసతి గృహాలు, క్రీడా సదుపాయాలు, ఇతర విద్యార్థి వసతులన్నీ ఒకే ప్రాంగణంలో ఉండేలా గడ్డిపల్లి పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దుతున్నామని భట్టి తెలిపారు. గ్రామీణ తెలంగాణ భవిష్యత్తుపై పెట్టుబడిగా ఈ పాఠశాలను అభివర్ణించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రముఖ పాఠశాలలతో సమానమైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.గ్రామీణ, గురుకుల విద్యాసంస్థల్లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న మౌలిక వసతుల కొరతను ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా పరిష్కరిస్తున్నామని ఉత్తమ్ తెలిపారు. అనేక విద్యాసంస్థలు అద్దె భవనాల్లో లేదా సరిపడని భవనాల్లో నడుస్తూ తరగతి గదులు, వసతి, పారిశుధ్య సదుపాయాల కొరతను ఎదుర్కొన్నాయని చెప్పారు. గ్రామీణ పిల్లలకు కూడా ఇతర ప్రాంతాల్లో లభించే నాణ్యమైన విద్య, సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 105 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 105 పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రూ.200 కోట్లతో చేపట్టిన గడ్డిపల్లి పాఠశాల ఈ కార్యక్రమంలో భాగమని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీతోపాటు ఇతర వర్గాల విద్యార్థులు కలసి చదువుకునేలా నాణ్యమైన విద్య, వసతి, క్రీడా సదుపాయాలు, సమగ్ర విద్యార్థి సహాయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వివరించారు.

గడ్డిపల్లి ప్రాజెక్టును మంజూరు చేయడంతోపాటు మారుమూల ప్రాంతానికి స్వయంగా వచ్చి పనులను సమీక్షించిన భట్టి విక్రమార్కకు ఉత్తమ్ కృతజ్ఞతలు తెలిపారు.నిర్మాణ సంస్థకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తున్న ఆర్థిక శాఖకు ధన్యవాదాలు చెప్పారు. భూమి, అనుమతులు, పాఠశాలకు చేరుకునే రహదారి ఏర్పాట్లలో సహకరించిన సూర్యాపేట జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. పాఠశాల, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.హుజూర్‌నగర్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

గడ్డిపల్లి పాఠశాలతో హుజూర్‌నగర్ నియోజకవర్గం, పరిసర గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఇంటికి చేరువలోనే నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని ఉత్తమ్ తెలిపారు. హుజూర్‌నగర్‌ను తెలంగాణలోని అగ్రగామి నియోజకవర్గాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని తెలిపారు.మునగాల కమ్యూనిటీ కిచెన్, గడ్డిపల్లి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా గ్రామీణ సూర్యాపేటలోని పిల్లల జీవన ప్రమాణాలు, పౌష్టికాహారం, విద్యావకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రులు పేర్కొన్నారు.కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

# ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్టు విజయాల పరంపర

## పాక్‌పై భారత్ సంచలన విజయం నమోదు

ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్టు తన 10 ఏళ్ల విజయ పరంపరను కొనసాగించింది. ఉత్కంఠభరితమైన సెమీఫైనల్‌లో పాకిస్థాన్‌ను 4–3 తేడాతో ఓడించి భారత హాకీ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించింది. భారత విజయంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేయగా.. సుఖ్‌జీత్ సింగ్, అభిషేక్ చెరొక గోల్ సాధించారు. స్కోరు 3–3తో సమమైన తర్వాత 60వ నిమిషంలో భారత్ తన చివరి గోల్‌ను నమోదు చేసింది. గిఫు ప్రిఫెక్చురల్ గ్రీన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ ఎంతో ఉత్కంఠభరితంగా సాగింది. భారత్ తరపున కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేశాడు. 5వ, 13వ నిమిషాల్లో లభించిన పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలచి భారత్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత 23వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ గోల్ చేసి జట్టుకు ఆధిక్యాన్ని అం'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేనట్లే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్

సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం. 'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. కథ, నటీనటులు, సాంకేతిక విభాగం ఇలా ప్రతి విషయంలోనూ భారీగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా అల్లు అర్జున్ అభిమానుల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని పెంచుతోంది.

## ర్యాంకింగ్స్‌లో శ్రీ చరణి సరికొత్త రికార్డు

భారత యువ స్పిన్నర్ శ్రీ చరణి ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. కెరీర్‌లోనే అత్యుత్తమంగా 817 రేటింగ్ పాయింట్లకు చేరుకుంది. దీంతో 2018 నవంబర్‌లో ఆస్ట్రేలియా బౌలర్ మేగన్ షట్ సాధించిన 806 పాయింట్ల రికార్డును అధిగమించింది. మహిళల టీ20 క్రికెట్లో మరే బౌలర్ ఇప్పటివరకు ఈ స్థాయిలో రేటింగ్ అందుకోలేదు. ఇప్పటికే టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్‌గా ఉన్న చరణి.. ఇప్పుడు ఆ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో చరణి అద్భుతంగా రాణించింది. జపాన్‌పై 4/10తో కెరీర్‌లోనే అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన నమోదు చేసింది. అనంతరం శ్రీలంకతో జరిగిన స్వర్ణ పతక మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టింది. ఈ మ్యాచ్‌లో భారత్ 147 పరుగుల తేడాతో గెలిచి స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

## 'మొహబ్బత్' సినిమా టీజర్ ఆవిష్కరణ!

సంతోష్ రాజా, శ్రేయాస్ సేన్ ప్రధాన జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'మొహబ్బత్'. ఏబీఎస్ ప్రొడక్షన్స్ పతాకంపై మ్యాక్ దర్శకత్వంలో అఫ్రోజ్ షేక్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాయలసీమ నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకుంటున్న ఈ మ్యూజికల్ ఎమోషనల్ లవ్‌స్టోరీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఆవిష్కరణోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక వేడుకకు ప్రముఖ హీరో నవదీప్ మరియు టాలెంటెడ్ డైరెక్టర్ కరుణకుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరితో పాటు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సలీమ్ షేక్, దర్శకుడు మ్యాక్, సినిమాటోగ్రఫర్ వైఎస్ కృష్ణ, రచయిత కలాం, నటులు అజయ్ ఘోష్, ఈశ్వర్ సాయి, మనోజ్, సాత్విక్, సంతోషి, దుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేదికపై చిత్ర యూనిట్ సభ్యుల సమక్షంలో హీరో నవదీప్ సినిమా టీజర్‌ను ఆవిష్కరించి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నవదీప్ మాట్లాడుతూ.. నిర్మాత అఫ్రోజ్ అమెరికాలో మంచి ఉద్యోగం చేస్తూనే, తన సొంత ఊరిలో ఒక స్కూల్‌ను నిర్మించడమే కాకుండా, ఇప్పుడు తన కలల సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. వారు ఎంతో అంకితభావం ఉన్న నిర్మాతలుగా కనిపిస్తున్నారు. ఈ సినిమా ద్వారా దర్శకుడు ఎంతో మంది కొత్త టాలెంటెడ్ నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేసి ప్రోత్సహించడం అభినందనీయం. చిత్రంలోని విజువల్స్ మరియు టీజర్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. నటుడు అజయ్ ఘోష్ మాట్లాడుతూ.. అమెరికాలో సుమారు 25 సంవత్సరాలుగా ఉద్యోగం చేసిన అఫ్రోజ్ గారు, ఇన్నేళ్ల తర్వాత సినిమా తీయాలనే తన కలను నిజం చేసుకుంటున్నారు. సినిమా నిర్మాణం అనేది సామాన్యమైన విషయం కాదు, ఇదొక ఎంతో టఫ్ జాబ్. అలాంటి రంగంలో అడుగుపెట్టిన వీరు ఇండస్ట్రీలో మంచి నిర్మాతలుగా ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నాను. ఇది 'ప్రేమిస్తే' సినిమాను తలపించేలా సాగే ఓ డిఫరెంట్ అండ్ ఎమోషనల్ లవ్‌స్టోరీ. రాయలసీమ వాస్తవ సంఘటనల నేపథ్యంలో సాగే ఈ కథ ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సునీల్ కశ్యప్ అందించిన సంగీతం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది" అని పేర్కొన్నారు.

## రచితా రామ్ బుగ్గలు గిల్లిన అభిమాని

కన్నడ స్టార్ హీరోయిన్, 'డింపుల్ క్వీన్'గా పేరుగాంచిన రచితా రామ్‌కు తన పుట్టినరోజు వేడుకల్లో ఒక అభిమాని నుంచి ఊహించని, ఆసక్తికరమైన అనుభవం ఎదురైంది. సెల్ఫీ తీసుకున్న ఆనందంలో ఓ యువకుడు ఆమె బుగ్గలు గిల్లగా, రచిత ఏమాత్రం కోపగించుకోకుండా చిరునవ్వుతో స్పందించి తన అభిమానుల మనసు గెలుచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా రచితా రామ్ తన పుట్టినరోజును అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అక్టోబర్ 3న అర్ధరాత్రి నుంచే బెంగళూరులోని ఆర్‌ఆర్ నగర్‌లో ఉన్న ఆమె నివాసం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఆమె నటించిన పాత్రల భారీ కటౌట్లతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. అభిమానుల ప్రేమకు స్పందించిన రచిత, వారితో కలిసి ఫొటోలు దిగుతూ సందడి చేశారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆప్యాయంగా ఆమె రెండు బుగ్గలను గిల్లాడు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434